www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 08 | ఫిబ్రవరి | 2026 పేజీలు : 8

## ఏసిబికి చిక్కిన అటవీ శాఖాధికారి



**-జనవరి మూడు నుంచి పరారీ**
**-విశాఖలో అదుపులోకి తీసుకున్న ఏసిబి**

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** లంచం తీసుకున్న కేసులో గత నెల మూడవ తేదీ నుంచి పరారీలో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో డివిజనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న తాటి శ్రావణిని ఏసిబి అధికారులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. లంచం తీసుకున్న కేసులో ఆమె పరారీలో ఉండగా విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ వద్ద ఏసిబి డిఎస్‌పి రమేష్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే... డివిజనల్ మేనేజర్‌గా ఉన్న శ్రావణి గుత్తేదారలు వద్ద నుంచి పెద్ద మొత్తంలో మిగతా 2లో..

# కమ్యూనిస్టుల గెలుపు.. అభివృద్ధికి మలుపు..!











**- ఆత్మగౌరవాన్ని గెలిపించుకుందాం**
**- నిబద్ధతగా ప్రజలతో ఉండేది కమ్యూనిస్టులే**
**- సిపిఐ అభ్యర్థులను గెలిపించడి**
**- సిపిఐ జాతీయ నేత డా.కె.నారాయణ**

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, సిపిఐ జాతీయ కమీషన్ చైర్మన్ డా.కె. నారాయణ తెలిపారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆయన శనివారం రామవరంలోని 6 డివిజన్లు, బర్మాక్యాంపు, ప్యూన్‌బస్తీ, పాత కొత్తగూడెం ఏరియాల్లోని డివిజన్లలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి  ఎస్‌కే సాబీర్ పాషాతో కలిసి రోడ్‌షోలు, బస్తీ కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎర్రజెండాలతో ఎదురేగి పెద్ద ఎత్తున హారతులు పట్టారు. సిపిఐ జిందాబాంద్, ఎర్రజెండా వర్ధిల్లాల్లి అంటూ నినాదలు చేయడంతో పాటు పలువురు మహిళలు విజిల్స్ వేస్తూ, డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ ప్రచారాన్ని ఉధృతలూగించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ 2023వ సం.లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారానే పాల్వంచతో కలిపి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఓటర్లకు గుర్తు చేశారు. మూడు దశాబ్దాలుగా ఎన్నికలు జరగని,పాల్వంచకు ఎన్నికలు జరిపించడమే కాకుండా కొత్తగూడెంను కారోప్పరేషన్ గా మార్చిన ఘనత సిపిఐదే అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల వేళ ఊరు పేరు,అడ్రస్ లేని గుంట నక్కలు ఓట్ల కోసం వస్తున్నాయని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ ఎన్నికలు ఆత్మగౌరవానికి, అహంకారానికి మిగతా 2లో..

## మున్సిపాలిటీల్లో పంపిణీ షురూ..!



**-పెరిగిన ఓటు ధర**
**-పంపిణీతో కొట్టుకుపోతున్న సేవలు, హామీలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మున్సిపల్ ఎన్నికల్లో సేవలు, పరిచయాలు, రాజకీయాలు వీటితో పాటు ఓట్ల కొనుగోలు ప్రధానమైంది. మొదటి మూడు సంగతి ఎలా ఉన్నా నాలుగోదైనా డబ్బు పంపిణీ చేయకపోయినా ప్రత్యర్థి కంటే తక్కువ చేసినా ఫలితం దక్కే అవకాశం కనిపించడం లేదు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కొందరు అభ్యర్థులు అప్పుడే పంపిణీ షురూ చేశారు. నామినేషన్ నాటి నుంచే మందు విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్న అభ్యర్థులు చివరిలో పంపిణీకి ఆటంకం ఏర్పడుతుందన్న భావనతో నాలుగు రోజులు ముందుగానే డబ్బు పంపిణీ షురూ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డులో ఇప్పటికే ఓటు ధర ఐదువేలు పలుకుతుందని ప్రత్యర్థి పంపిణీ చేసే దానిని బట్టి అవసరమైతే మరో దఫా పంపిణీ చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఈ వార్డు కాదు ఇప్పుడు ఎన్నికలంటేనే ఓటర్ల అమ్మకాలు, అభ్యర్థుల కొనుగోళ్లుగా మారింది. తక్కువో ఎక్కువో పోటీని బట్టి ఉంటుంది కానీ పంపిణీ అయితే తప్పనిసరి అయింది. పంచాయతీ మిగతా 2లో..

## భట్టి రోడ్‌షోకు అపూర్వ స్పందన





- జన సంద్రంగా మారిన పట్టణం

3లో

## వైరాలో రసవత్తర పోరు..!




2లో

# కమ్యూనిస్టుల గెలుపు.. అభివృద్ధికి మలుపు..!









**(మొదటిపేజీ తరువాయి)**

నడుమ సాగుతున్నాయని, ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికలు పూర్తయిన తర్వాత ముఖం చాటేస్తారని, కానీ నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాల్పంపులు చేసుకునే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే అన్ని విధాలా బాగుంటుందన్నారు. స్థానిక సిపిఐ నేతలే కార్పోరేషన్ ఎన్నికల్లో నిలబడ్డారని, మన వారు, మనతో నిత్యం ఉండే వారిని గెలిపించుకోవడం అంటే మనల్ని మనం గెలిపించుకున్నట్లే అన్నారు. అధికారం ఎటుంటే ఆ పార్టీ కండువాలు కప్పుకునే వారికి ప్రజల ఓట్లు అడిగే నైతిక విలువ లేదని, అధికారం లేని రోజుల్లో ఈ నాయకులుగా చెప్పుకునే వారు ఏ నాడైనా ప్రజలతో మమేకమయ్యారా అని ప్రశ్నించారు. కానీ కమ్యూనిస్టులు అధికారం ఉన్నా లేకున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల వెంట ఉంటూ వారి సమస్యల కోసం పోరాటాలు చేస్తారని గుర్తు చేశారు. ఎంఎల్‌గా కూనంనేని సాంబశివరావు గెలిచిన నాటి నుండి ఈ ప్రాంతాలు ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయని, ప్రజా అవసరాలు, సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు కాబట్టి ఆయా ప్రాంతాల్లో మౌళిక సదుపాయలను కల్పిస్తూ, భవిష్యత్ అవసరాలకు ప్రణాళికలు రచిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తూ నిధులు రాబడుతున్నారని తెలిపారు. నూతనంగా జరగబోయే కార్పోరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అవసరమని, తద్వారా అవినీతి రహిత పాలన ప్రజలకు అందుతుందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ,టిడిపి ప్రజా సంఘాల పోరాటం సత్ఫలితం దిశగా దూసుకుపోతుందని, ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ ఘన విజయం సాధించి ఎర్ర జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మనం వేసే ఓటు మన ప్రాంత అభివృద్ధికి ఆధారం కానుందని, ఆ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని, సిపిఐ అభ్యర్థుల ఎన్నికల గుర్తు కంకికొడవలికి ఓటు వేయడం ద్వారా అవినీతిని తావులేకుండా చేసిన వారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, ఎస్‌కే ఫహీమ్, జీ వీరస్వామి, వాసిరెడ్డి మురళీ,వై ఉదయ్ భాస్కర్, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, విద్యానగర్ గ్రామపంచాయితీ సర్పంచ్ భూక్యా శాంతి ప్రియ, నాయకులు వాకపల్లి హరినాథ్, గోపి కృష్ణ, జహీర్, ఉల్లోజు వెంకట్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జక్కుల గట్టయ్య, కిరణ్, భవాని, కిలార్ ప్రసాద్‌తో పాటు అభ్యర్థులు భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, కంచర్ల హిమశ్రీ, ఎర్రబెల్లి శంకర్, కనుకుంట్ల సాహితి, కూరపాటి సుధాకర్, పోలమూరి ధనలక్ష్మి, పి ఇందిరా ప్రియదర్శిని, పడాల ఆకాంక్ష, మంద నాగలక్ష్మి ,కోలాపూరి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో రసవత్తర పోరు..!


**-బిఆర్ఎస్‌కు సానుకూలంగా మారిన ఛైర్‌పర్సన్ అభ్యర్థి**
**-అధికారమే కాంగ్రెస్ బలం**
**-వామపక్షాల మద్దతుతో 'కారు' ముందంజ**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాజకీయ చైతన్యానికి, ప్రశాంత రాజకీయాలకు పెట్టింది పేరైన వైరాలో మున్సిపల్ ఎన్నికల్లో రసవత్తర పోరు నడుస్తుంది. వామపక్షాలను కలుపుకుని బిఆర్ఎస్ అధికార కాంగ్రెస్‌ను ఢీకొంటుంది. మున్సిపల్ ఎన్నికల ప్రకటన నాడు ఏకపక్ష గెలుపు ఉంటుందని భావించిన వారు ఇప్పటి పోటీని చూసి ఆశ్చర్యపోతున్నారు. వైరాలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవటం, ఆ పార్టీకి అత్యంత అవసరం. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సొంత మండలం కావటం, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యం, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బొర్రా రాజశేఖర్ తదితర ప్రముఖులు వైరాకు చెందిన వారే. ఇంత మంది ప్రముఖులు ఉండి కాంగ్రెస్‌ను గెలిపించుకోటం సాధ్యం కాకపోతే విమర్శలు ఎదుర్కొనక తప్పదు. వర్గపోరు కారణంగా వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ గట్టి పోటీని ఎదుర్కొంటుంది. ఛైర్‌పర్సన్ అభ్యర్థి తేలకపోవటం, డిసిసి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి నామినేషన్ వేసి ఉపసంహరించుకోవటం, ఒకరిద్దరికి బీఫాం ఇచ్చి వెనక్కు తీసుకోవటం, చివరి నిమిషంలో సిపిఐతో పొత్తు చెడిపోవటం కాంగ్రెస్‌కు కొంత నష్టం కలిగించింది. వర్గాల పేరున సీట్లు పంచుకున్నారన్న ప్రచారం ఓటర్లందరికీ చేరింది. అధికారంలో ఉండటం, స్థానికంగా శాసన సభ్యులు ఉండటం కలిసి వచ్చే అంశం. నాలుగైదు వార్డుల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపటం కూడా సానుకూల అంశమే. బిఆర్ఎస్ ఎవరు ఊహించనివిధంగా పోటీలోకి వచ్చింది. బిఆర్ఎస్ నేతలు పువ్వాడ అజయ్‌కుమార్, నామ నాగేశ్వరరావు, తాతా మధుసూదన్ వైరా మున్సిపాలిటీలో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీనికి తోడు మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు సతీమణి స్వరూపరాణిని మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా బిఆర్ఎస్ ప్రకటించటం కూడా బిఆర్ఎస్‌కు అనుకూలంగా మారింది. 20వార్డుల్లో ఒకట్రెండు మినహా మిగిలిన చోట్ల బలమైన అభ్యర్థులను బిఆర్ఎస్ రంగంలోకి దింపింది. పార్టీ శ్రేణులు కూడా గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. పార్టీ మొత్తం ఐక్యంగా ఉండటం, తెలుగుదేశంలో మెజార్టీ బాగం బిఆర్ఎస్‌కు మద్దతుగా నిల్వటం, వామపక్షాల పొత్తు గెలుపు దరి చేరుస్తుందని అంచనా వేస్తున్నారు.

**కలిసి వచ్చిన వామపక్షాల పొత్తు :**

వైరాలో మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు వామపక్షాలతో పొత్తు కలిసి వచ్చింది. సిపిఐ, సిపిఎం ను కలుపుకుని పోవటంలో బిఆర్ఎస్ సఫలీకృతమైంది. సిపిఎంకు మూడు, సిపిఐకి ఒక స్థానం కేటాయించటంతో మూడు పార్టీల కార్యకర్తలు అమరికలు లేకుండా ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారు. వామపక్షాలకు ఉన్న బలమైన క్యాడర్ బిఆర్ఎస్‌కు అదనపు బలంగా మారింది. వామపక్షాల నేతలు విస్తృతంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్ ఫ్రంట్‌కు ప్రతిష్టాత్మంగా మారిన వైరా మున్సిపల్ ఎన్నికల్లో చివరి రెండు రోజులే కీలకం కానున్నాయి.

## నేడు ఏదులాపురంలో నారాయణ ప్రచారం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా॥ కె. నారాయణ ఆదివారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఉదయం తొమ్మిది గంటలకు 31, 32 వార్డులలో, 10 గంటలకు 30, 29, 28 వార్డులలో, 12 గంటలకు 23, 24 వార్డులలో ప్రచారం నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ముత్తగూడెం పరిధిలోని 20, 21 వార్డుల్లో జరిగే ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 5, 19వ వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తారు. నారాయణతో పాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఆయా వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు, పార్టీ బాధ్యులు పాల్గొంటారు.

## ఏసిబికి చిక్కిన అటవీ శాఖాధికారి

**(మొదటిపేజీ తరువాయి)**

కమిషన్ డిమాండ్ చేశారు. గుత్తేదారు నుంచి యూనిట్ నెంబర్ ఎనిమిది నుంచి 15 వరకు మొత్తం 32వేల టన్నుల జామాయిల్ నరికివేత పనులకు గాను ఒక్కో టన్నుకు రూ. 90ల చొప్పున రూ.28,80,000 లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అందులో భాగంగా పెనగడప గ్రామ శివారులోని తొమ్మిదవ యూనిట్‌కు సంబంధించిన 3,900 టన్నుల జామాయిల్ నరికివేత పనులకు భవిష్యత్తు బిల్లుల ఆమోదం కోసం టన్నుకు రూ. 90 చొప్పున రూ.351000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న సమయంలో ప్లాంట్ మేనేజర్ రాజేందర్, అతనికి సహకరించిన గోపాలకృష్ణను ఏసిబి అధికారులు జనవరి మూడున అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన డివిజనల్ మేనేజర్ శ్రావణి అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. ఆమె ముందస్తు బెయిల్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. అయినా బెయిల్ లభించ లేదు. ఏసిబి అధికారులు తాటి శ్రావణి కదలికలపై నిఘా ఉంచారు. చివరకు ఆమెను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చనున్నట్లు అధికారులు తెలిపారు.

## మున్సిపాలిటీల్లో పంపిణీ షురూ..!

**(మొదటిపేజీ తరువాయి)** ఎన్నికల సందర్భంగానే ఓటు ధర పెరిగింది. తీవ్రమైన పోటీ ఉన్నచోట కీలకమైన ఓట్లను పదివేల చొప్పున కొనుగోలు చేశారు. మరికొన్ని గ్రామాల్లో గెలుపోటములను నిర్ణయించే 50 లేదా 100 ఓట్లను టోకుగా కొనుగోలు చేసినప్పుడు ఓటు పదివేల రూపాయల కంటే అధికంగానే పలికింది. ఇప్పుడు మున్సిపాలిటీలలోనూ అదే పరిస్థితి.

**తటస్థానికే ఓటర్లు మొగ్గు :**

ఎన్నికల సందర్భంగా ఏ పార్టీ వైపు వెళ్లకుండా తటస్థంగా ఉండేందుకు ఓటర్లు మొగ్గు చూపుతున్నారు. ఆయా పార్టీల పట్ల అభిమానం ఉన్న బయటపడటం లేదు. బరిలో నిలిచిన వారు పక్కాగా తమకు వ్యతిరేకం అనుకున్న వారికి డబ్బులు పంచడం లేదు. ఏ అభ్యర్థి అయినా 70 నుంచి 80 శాతం ఓటర్లకు మాత్రమే డబ్బు పంపిణీ చేస్తున్నాడు. అన్ని పార్టీలు ఇదే రీతి అవలంభిస్తుండడంతో జెండాలు పట్టుకుని ఎవరు బయటపడటం లేదు. అందుకే ప్రచారానికి, ర్యాలీలకి కూలీలు తప్ప ఓటర్లు రావడం లేదు. ఇప్పటికీ కమ్యూనిస్టు క్యాడర్ పార్టీ అభ్యర్థులకు ప్రచారం నిర్వహిస్తుండటం అభినందనీయం. తటస్థంగా ఉంటే పోటీలో ఉన్న అభ్యర్థులందరూ పంపిణీలో తమకు అవకాశం కల్పిస్తారన్న భావన నెలకొంది. అందుకే తటస్థ ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. గతంలో గ్రామాల్లో 10 శాతం కూడా తటస్థులు ఉండే వారు కాదు. ఇప్పుడు ఆ సంఖ్య తారుమారు అయింది.

**పంపిణీపై పట్టింపేదీ..**

ఎన్నికలంటే నియమ నిబంధనలు ఉంటాయి. అభ్యర్థి చరిత్ర, నడవడికతో పాటు ఎన్నికల సందర్భంగా ప్రత్యేక నియమావళిని అమలు చేయాలని అభ్యర్థులకు రాతపూర్వకంగా తెలియజేస్తారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని ఆయా స్థానాన్ని బట్టి ఖర్చు చేయాల్సిన మొత్తాన్ని, ఆ తర్వాత ఖర్చు లెక్కలు చూపాల్సిన విధానాన్ని తెలియజేస్తారు. ఇది వినటానికి, చెప్పుకోవటానికి చాలా బాగుంటుంది. కానీ ఎన్నికల నిబంధనలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇష్టానుసారంగా డబ్బులు పంపిణీ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికార యంత్రాంగమే పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. సామాన్యులు ఎన్నికల బరిలో నిలిచే పరిస్థితి లేదు. ధనం మూలం మిథం జగత్ అన్నట్లు డబ్బు ఉన్న వారికే పదవి దక్కుతుంది.

## సమాచార హక్కు చట్టం ఉల్లంఘిస్తే అధికారులకు జరిమానాలు తప్పవు

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ప్రభుత్వ సంస్థల్లో పారదర్శకతను, ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంచడమే ఉద్దేశంగా సమాచార హక్కు చట్టం ప్రభుత్వం రూపొందించిందని, కానీ మణుగూరు మండలంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో సమాచార హక్కు చట్టం లక్ష్యం నీరు గారిపోతుందని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ప్రైవేటు విద్యాసంస్థలు వేల రూపాయలు పైనే ఫీజులు వసూలు చేస్తున్నారని, నిబంధనలు ఉల్లంఘిస్తూ డొనేషన్, అడ్మిషన్ ఫీజులను ఇబ్బడి ముబ్బడిగా పేదలను దోచుకుంటున్నారని, సంబంధిత విద్యాసంస్థల పర్మిషన్ల సమాచారాన్ని కోరితే విద్యాశాఖ అధికారిణి చూసీచూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకు ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారిణి వత్తాసు పలకడం లో మాంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలని ఈ విషయం పై సెంట్రల్ Central information commission లో కూడా నమోదు చేయడం జరిగింది. మణుగూరు విద్యా శాఖ అదికారీ ప్రయవేట్ విద్యా సంస్థలు సమాచారం హక్కు చట్టం 2005 పరిధిలోకీ రాదని కావాలని తప్పుడు సమాచారం ఇచ్చారు దిని పైన తెలంగాణ హైకోర్టు లో ఫిల్ వేయడం జరిగింది అని తెలిపారు.

# భట్టి రోడ్‌షోకు అపూర్వ స్పందన

**- జన సంద్రంగా మారిన పట్టణం**





**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భటివిక్ర మార్క మల్లు పాల్గొన్న రోడ్ షోకు పట్టణ ప్రజలు అపూర్వమైన స్పందన లభించింది. భట్టి రాకతో మధిర పట్టణం మొత్తం జనసంద్రంగా మారి పండుగ వాతావరణాన్ని తలపించింది. రోడ్‌షో ప్రారంభమైన క్షణం నుంచే ప్రధాన రహదారులు ప్రజలతో కిటకిటలాడాయి. ప్రధాన జంక్షన్లు జనజాతరను తలపిస్తూ కాంగ్రెస్ అనుకూల నినాదాలతో మార్మోగాయి. ఎటు చూసినా ఉత్సాహం, భావోద్వాగాలు వెల్లి విరిశాయి. కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రోడ్ షోకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడుతూ మధిర ప్రధాన రహదారులకు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. మహిళలు హరతులతో స్వాగతం పలుకగా, ఆడబిడ్డల కోలాటాలతో ఆనందాన్ని పంచుకున్నారు. డప్పుల మోతలు, జన జేజేలతో పట్టణాన్ని హోరెత్తించారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్**

**-జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (ఫిబ్రవరి 8న) ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపిడివో కార్యాలయం మీటింగ్ హాల్‌లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపిడివో కార్యాలయం మీటింగ్ హాల్‌లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్‌ఎస్‌లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖ అధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

**- ప్రచారంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం**



**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** నూతనంగా ఏర్పడ్డ అశ్వారావుపేట మున్సిపాల్టీ ప్రజల పక్షాన పోరాడే, ప్రశ్నించే గొంతుకలను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సయ్యద్ సలీం అన్నారు. శనివారం సిపిఐ బలపరిచిన అభ్యర్థి తిర్నాటి సంజయ్ విజయాన్ని కాంక్షిస్తూ 19వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు స్థానికేతర్లు 19వవార్డులో పోటీ చేస్తున్నారని, వారికి ఓటేస్తే వాళ్ల గేట్ల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. సిపిఐ పార్టీ బలపర్చిన 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సంజయ్ స్థానికుడని, విద్యావంతుడు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిని వారి తండ్రి సిపిఐ సీనియర్ నాయకుడు సత్యనారాయణ అతని కుమారుడు సంజ్ అడ్వకేట్‌గా సుపరచితుడని తండ్రి అడుగుజాడల్లో కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న సంజయ్‌కి ఓటర్లు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్త సమస్యలు తెలిసిన వ్యక్తి సిపిఐ అభ్యర్థి కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కల్లబొల్లి మాటలు చెప్పుకుంటూ కాంగ్రెస్ ఇతర పార్టీలతో పోటీ చేసిన అభ్యర్థులు వచ్చి ఓట్లు వేయించుకుని తర్వాత పట్టించుకోరని అన్నారు. అశ్వారావుపేట ఏరియాలో ఇళ్లు లేని ఎంతో మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐదేనన్నారు. ప్రభుత్వ భూమిలో గత ఐదు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలను నిర్దాక్షిణంగా కూలివేల్చి నిరుపేదల పొట్ట గొట్టారని, అలాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మున్సిపాల్టీ ఎన్నికల్లో మళ్లీ వచ్చి ఓట్లు అడుగటం సిగ్గు చేటన్నారు. మున్సిపాల్టీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నూకవరపు విజయ్‌కాంత్, సత్యావతి, మండల పార్టీ అధ్యక్షులు వగ్గెల అర్జున్‌రావు, ఎఐటియుసి మండల అధ్యక్షులు పటాన్ జలాల్, మున్నా, సైదా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో డెమోక్రటైజింగ్ ఏఐపై వర్క్ షాప్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భారతదేశంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వేగంగా అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు ఏఐ సాధనాలపై అవగాహన కలిగి ఉండి వాటిని సమాజ అవసరాలకు ఉపయోగించాలని ఎస్‌బిఐటి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి సూచించారు. స్వర్ణభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్‌బిఐటి) అటానమస్ కళాశాలలో ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన డెమోక్రటైజింగ్ ఏఐ రిసోర్సెస్ వర్క్ షాపులో కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి పాల్గొని మాట్లాడారు. కళాశాల ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా అత్యాధునీక సదుపాయాలు, డాక్టరేట్ అర్హత కలిగిన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో ఉత్తమ వేదికను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన టెక్నో క్రాట్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. త్వరలో ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ఇండియా ఏఐ ప్రీ సమ్మిట్ 2026కు ముందస్తు కార్యక్రమాల భాగంగా జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యతో పాటు ఆధునీక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలని ఇందు కోసం కళాశాల ప్రోత్సహిస్తుందన్నారు. డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లను క్రమం తప్పకుండా ఉపయోగించి విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా తయారవ్వాలన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న డా॥ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో ఏఐ నైపుణ్యాల్లో భారీ లోటు ఉందన్నారు. సొంత ఏఐ మోడల్స్, డేటాసెట్లు అభివృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతున్నప్పటికీ వాటిని సమర్థవంతంగా వినియోగించ గల ఏఐ ఇంజనీర్ల కొరత ఎక్కువగా ఉందన్నారు. ఏఐ అభివృద్ధికి భారీగా విద్యుత్ అవసరం, స్థిరమైన ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు కీలకమని తెలిపారు. ఏఐ డెమోక్రటైజేషన్ అంటే దాని ప్రయోజనాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరాలని ఆయన తెలిపారు. ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంఫాక్ట్ సమ్మిట్ గురించి ప్రస్తావించారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ ఏఐ సదస్సు ఇదేనన్నారు. అనంతరం నిర్వహించే ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఏఐ భవిష్యత్తు, జాతీయ అభివృద్ధిలో దాని పాత్రపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ హెడ్ డా॥ ఎం. మురళీమోహన్, పి. అశ్వని, వివిధ విభాగాల హెచ్‌వోడిలు, టిపివో సవిత తదితరులు పాల్గొన్నారు.

# తీర్థాల జాతర విజయవంతంపై సమీక్ష



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఈ నెల 14నుంచి జరగనున్న తీర్థాల సంగమేశ్వరుని జాతరవిజయవంతంపై ఆలయంలో శనివారం అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో..పలు శాఖల అధికారులు పాల్గొని, వారు చేపట్టిన పనులు, చేయాల్సినవాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య శైలజ, ధర్మకర్తలిమండల చైర్మన్ రామోజీ, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, సిపిఐ రాజు, ఆర్ఐ రవికాంత్, జిపిఓలు రవికుమార్, అనిల్‌కుమార్, మాజీ సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బోడా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో పైథాన్ శిక్షణ పూర్తి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం మూడు రోజుల పాటు నిర్వహించిన పైథాన్ వర్క్‌షాప్ శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శిక్షణదారులుగా సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కళాశాల, సికింద్రాబాద్ మరియు అమృత విశ్వ విద్యాపీఠంకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు పెంపొందించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ శిక్షణ నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమానికి వర్చువల్‌గా హెటేరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత డా. బండి పార్థసారథిరెడ్డి అభినందనలు తెలిపారు. కళాశాల కార్యదర్శి దాసరి ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వూటుకూరి శేషారత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# 9, 10 తేదీల్లో మాస్‌లైన్ నిరసనలు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** మోడీ ప్రభుత్వ విధానాలు, అమెరికాతో చేసుకున్న ఒప్పందం తదితర విషయాలను నిరసిస్తూ ఫిబ్రవరి 9, 10 తేదీలలో మండల, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందం భారతదేశానికి తీవ్ర ద్రోహం తలపెడుతుందని జీరో శాతం పన్నులతో అమెరికా ఉత్పత్తులు ముఖ్యంగా పౌల్ట్రీ, వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవడం మన వ్యవసాయ రంగానికి, ఉపాధి రంగానికి మరణ శాసనం వంటిదని రంగారావు తెలిపారు. మోడీ ప్రభుత్వం దీనిని దాచిపెట్టి మోసం చేస్తుందన్నారు. ఈ ఒప్పందాలను నిరసిస్తూ మండల, జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# మధిర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు ప్రారంభం




**ప్రజాపక్షం/ మధిర :** మధిర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డిసిడిసి కిడ్ని కేర్ డయాలసిస్ కేంద్రంలో సేవలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభంతో కిడ్ని సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ సూపరిండెంట్ కె.అనీల్ కుమార్, డాక్టర్ మల్లికార్జున్‌రావు(ఎండి), డయాలసిస్ వైద్య సేవలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభం వల్ల మధిర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సమయానుకూలంగా విశ్వసనీయమైన వైద్య సేవలు అందనున్నాయని తెలిపారు. అలాగే మహిళలకు సంబంధించి గైనకాలజిస్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారని, అవసరమైన శస్త్ర చికిత్సలు కాన్పులు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో ఆరోగ్య సేవలు ఆసుపత్రికి వచ్చే వారికి అందించడం జరుగుతుందని, ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర కే.రాఘవేంద్రరావు, డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జి కె.వంశీ, రీజినల్ మేనేజర్ డి. శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే బంగారం షాపులో చోరీ




**ప్రజాపక్షం/పెనుబల్లి:** పట్టపగలు బంగారు షాపులో చోరీ జరిగిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం విఎం గ్రామంలో కొత్తగూడెం రోడ్డులోని గల ఆచారి జువెలరీ షాప్ లో శనివారం పట్ట పగలు గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి సుమారు రూ. 5 లక్షల విలువ కలిగిన బంగారాన్ని చోరీ చేసి అక్కడ నుండి పరారయ్యాడు. జువెలరీ షాపులో యజమానులు లోపల భోజనం చేస్తుండగా అది గమనించిన దుండగుడు బంగారం ఉంగరాల బాక్స్ ను సంచిలో పెట్టుకుని షాపు యజమానురాలుతో బంగారం కొనుగోలు చేసేందుకు వచ్చినట్లు మాట్లాడి మరల వస్తానని బయటికి వెళ్లిపోయాడు. ఆమె షో కేసులో బంగారం ఉంగరాల బాక్స్ లేదని గమనించి బయటికి వచ్చేలోపే దుండగుడు అక్కడనుండి పరారయ్యాడు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ ఘటనపై వియం బంజర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై కే వెంకటేష్ విచారణ చేపట్టారు.

## జియో సిగ్నల్స్ రాక ప్రజల అవస్థలు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** జియో టవర్ సిగ్నల్స్ రాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో పాటు మర్కోడు గ్రామంలో జియో టెలికాం సంస్థ టవర్స్ ఏర్పాటు చేవారు. మొదటిలో ఫోర్ జి ఫైవ్ జి అంటూ మాటలు చెప్పి సిమ్ములు బాగానే అమ్మినారు. కానీ రెండు మూడు కిలో మీటర్లు దాటితే అసలు సిగ్నలే ఉండదు. దగ్గర్లో ఉన్న ఇంటర్నెట్ సిగ్నల్ రాక చదువుకునే విద్యార్థులు, వ్యాపార వర్గాలు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఫోన్ పే కొడితే ఒక్కొక్క సారి తిరుగుతూ తిరుగుతూ తిరుగుతూ ఉంటుంది. కొన్ని సందర్భాలలో వాట్సాప్ మెసేజ్ కూడా ఓపెన్ కావడం లేదు. మర్కోడు గ్రామంలో జియో టవర్ తప్ప వేరే నెట్వర్క్ లేదు. గత్యంతరం లేక అదే నెట్వర్క్‌లో ఉండాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా సంబంధిత టెలికాం సంస్థ సిగ్నల్స్‌ని పునరుద్ధరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఐటిడిఏ పివో రాహుల్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** విద్యార్థులలో నైపుణ్యతను, విద్యకు సంబంధించిన మెలుకువలను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఐటిడిఏ పివో రాహుల్ అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు పంచాయితీ పరిధిలోని భీమవరం జిపిఎస్ పాఠశాలను, గొందిగూడెం గ్రామ పంచాయితీ బండ్ల సత్యం గుంపులోని జీపీఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలు తరగతుల విద్యార్థులతో బోర్డుపై రాయించి వారి ప్రతిభను గుర్తించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న వర్కర్లతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలన్నారు. విద్యార్థుల చదువుల, క్రీడల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిని గెలిపించండి



**ప్రజాపక్షం/కారేపల్లి:** వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు వైరా 12వ వార్డు అభ్యర్థి మిట్టపల్లి కృష్ణవేణి హస్తం గుర్తుపై పోటీ చేస్తున్నారు వారి గెలుపు ఆకాంక్షిస్తూ సింగరేణి మండల సర్పంచులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు వాంకుడోత్ హనుమంతరావు, బానోత్ రూప్లా, మోతి వీరస్వామి, తేజావత్ బాబురావు, కల్తి భద్రం, గుగులోతు వీరన్న, గూగుల్ శ్రీను, అజ్మీరా చిట్టి బాబు, బానోతు చందర్, బానోతు రామ్మూర్తి నాయక్, ఆంగోత్ ఠాగుర్, తదితరులు పాల్గొన్నారు.

## మిస్ట్ కళాశాల విద్యార్థినికి గోల్డ్ మెడల్

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని కొత్తూరులో గల మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని గండపునేని జె.ఎస్. శ్రావ్య శ్రీ (హాల్ టిక్కెట్ నం :21సి61ఏ0207) జేఎన్ టియూ హైదరాబాద్ 14వ స్నాతకోత్సవంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్‌గా ఎంపికై గోల్డ్ మెడల్‌తో పాటు కె.వి. రంగారెడ్డి మెమోరియల్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. మదర్ తెరిసా ఆటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ అభినందనలు తెలిపారు. గతంలో సివిల్, మైనింగ్ విభాగాల్లో గోల్డ్ మెడల్స్ వచ్చినట్లు గుర్తు చేశారు. కళాశాల సెక్రటరీ చలసాని సాంబశివరావు , ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి. రామచంద్ర రావు, ఈఈఈ హెచ్‌వోడీ డాక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి తదితరులు శ్రావ్య శ్రీని ఘనంగా సన్మానించారు.

## ఖాతాదారులకు అండగా బ్యాంక్ సేవలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** ఖాతాదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అండగా నిలుస్తోందని పాలేరు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ అనుదీప్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో నిర్వహించిన ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సులో ఆయన మాట్లాడారు. బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా, జీవన జ్యోతి పథకాలకు అర్హులైన ఖాతాదారులు తప్పక దరఖాస్తు చేసుకోవాలన్నారు. మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు, రైతులకు రుణాలు అందించడంలో పాలేరు శాఖ ముందంజలో ఉందన్నారు. అపరిచిత వ్యక్తులకు ఆధార్ ఓటీపీ, ఇతర ఓటీపీలు చెప్పి మోసపోవద్దన్నారు. డిజిటల మోసాలకు పాల్పడుతున్న వారి పట్ల జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. ఈసందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ఖాతాదారులకు అవగాహన కలిగేలా కళాజాత బృందం ఆట పాటలతో అలకరించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ మిత్ర కందాల నాగేంద్ర, సర్పంచ్ మక్క రామకృష్ణ, మాజీ సర్పంచ్ కందాల రవి, సిబ్బంది రాములు, డ్వాక్రా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పుర బరిలో సిపిఐ అభ్యర్థిగా మాజీ డిప్యూటీ కలెక్టర్

- ప్రజాక్షేత్రంలోకి ఉన్నత విద్యావంతునిగా పాండురంగా
- సార్ మా ఓటు మీకే అంటూ ఆశీర్వదిస్తున్న ఓటర్లు
- 24వ డివిజన్‌లో ముమ్మరంగా సాగుతున్న ఎర్రజెండా ప్రచారం





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఊరికి మంచి చేయాలనే తపన, నలుగురిని కలుపుకుపోయే మనసతత్వం ఉంటే రాజకీయాలలో రాణించవచ్చు. దీనికి తోడు పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం డిప్యూటీ కలెక్టర్ హోదాలో పనిచేసి అనుభవం ఉంటే ఇంకేముంది. విజయం ఇక నల్లేరుపై నడకేగా..ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 24వ డివిజన్ సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ నునావత్ పాండురంగా ఇప్పుడు అదే కోవకు చెందుతున్నారు. ప్రచారంలో అక్కడి ప్రజలు చూపిస్తున్న ఆదర అభిమానాలతో దూసుకుపోతున్నారు. వెంట వస్తున్న ఎర్రజెండా రెపరెపలు, ఎర్రదండు తోడ్పాటు వెరసి విజయం వైపు అడుగులేస్తున్నారు.

### 35 సంవత్సరాలు సర్వీస్...

నునావత్ పాండురంగా 35 సంవత్సరాలు విజయవంతంగా తన సర్వీస్‌ను కొనసాగించారు.ఈ క్రమంలో పాలనతో పాటు ప్రజల పట్ల చూపించిన నిబద్ధతకు నీరాజనంగా అనేక అవార్డులను సైతం సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ ద్వారా రూ.10వేలు రివార్డ్ అందుకొని, ఆ డబ్బును చదువుకునేందుకు నిరుపేద విద్యార్థికి అందించారు. ఇలా తను సర్వీస్ చేసిన ప్రతి ప్రాంతంలోనూ ప్రజల తలలో నాలుకగా పని చేశారు. అలాగే పేద విద్యార్థులు చదువుకోవడానికి తన జీతం నుంచే ఆర్థిక సహాయాలు అందించారు. అంతటి హోదాలో ఉన్నప్పటికీ ఏ రోజు ఒక్క అవినీతి మరకను కూడా తన దరికి చేరనివ్వలేదంటే నిజాయతీకి అద్దం పట్టింది.



### సమస్యలపై స్పష్టమైన హామీ...

ప్రజల ఆదర, అభిమానాలతో ముమ్మరంగా సాగుతున్న ప్రచారంలో అభ్యర్థి పాండురంగ ప్రజలకు స్పష్టమైన హామీనిస్తున్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు, ప్రధాన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. అంతే కాకుండా డివిజన్ అభివృద్ధిపై యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. ఈ హామీలతో ప్రజల నమ్మకాన్ని సంపాదిస్తుండగా..తను చేసిన ఉద్యోగం, సిపిఐ బలం అడ్వంటేజ్‌గా మారాయి. ఎర్రదండు తోడ్పాటు సాక్షిగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మీ విజయం మాది, ఈ వార్డు అభివృద్ధి మీదంటూ ఆశీర్వదిస్తున్నారు. ఓటర్లు సార్ మా ఓటు మీకే అంటూ గంటాపదంగా పేర్కొంటున్నారు.

### ప్రచారంలో విశేష ఆదరణ...

సిపిఐ 28వ డివిజన్ అభ్యర్థిగా నూనావత్ పాండు రంగ ప్రకటనతో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. మాజీ డిప్యూటీ కలెక్టర్ ఉన్నత విద్యావంతుడు, కమ్యూనిస్టు నాయకుడిచ్చిన గౌరవంతో సిపిఐ ఖ్యాతీ సైతం పెరిగింది. ఓటు అభ్యర్థించడానికి వచ్చినప్పుడు ప్రజలు చిరునవ్వుతో సాదరంగా ఆహ్వానిస్తూ కల్పిస్తున్న విశ్వాసం అభ్యర్థికి భరోసానిస్తున్నాయి. యువత ప్రచారానికి వచ్చిన సమయంలో కామ్రేడ్స్ మీరుండాలి, అంటూ పేర్కొంటుడటం విశేషం. ప్రచారానికి వందలాదిగా వెంట తరలివస్తున్న సిపిఐ బలగం తోడ్పాటు, ప్రజల దీవెనలతో జోరుగా సాగుతోంది.

## ఆదరించి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా...

-డాక్టర్ కాపా కటుంబం అంటే ప్రజలకు ఒక నమ్మకం
-ఇందిరమ్మ పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి
-ఎమ్మెల్యే కృషితో మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా
-డాక్టర్ కాపా చంద్రకళ







**ప్రజాపక్షం/వైరా:** డాక్టర్ కాపా మురళీకృష్ణ , చంద్రకళ దంప తుల ఈ ప్రాంతంలో అందరికి సుపరిచితులు. గత కొన్ని సంవ త్సరాలుగా కాపా దంపతులు వైద్య సేవలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పా ల్గొంటూ ఎంతోమందికి అండ గా నిలిచిన కుటుంబం. ఏ పద వి లేకుండానే సేవా కార్యక్రమాల్లో అంతగా లయన్స్‌క్లబ్ ద్వారా సేవలందించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతులు ప్రజాప్రతినిధిగా ఉంటే ప్రజలకు మరింత సేవలు అందిస్తారు. డాక్టర్ చంద్రకళ వైరా మున్సిపాలిటీలోని ఆరో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నామినేషన్‌చేసిన నాడు నుండి నేటి వరకు కాపా చంద్రకళ ఆమె భర్త కాపా మురళీకృష్ణ వార్డు ప్రజలతో మమేకమై వారిలో ఒకరిలా ఉంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించేందుకు కౌన్సిలర్ అభ్యర్థిగా డాక్టర చంద్రకళను గెలిపించాలని అంటున్నారు. ప్రచార పర్వంలో దూసుకుపోతున్న కాపా చంద్రకళ మాట్లాడుతూ రాష్ట్రంలో నడుస్తున్న ప్రజాపాలన గురించి చెప్పవలసి అవసరం ఉంది, ఎందుకంటే అధికారం చేపట్టిన తర్వాత ప్రతి ఇంటికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి, అలాంటి సంక్షేమం అభివృద్ధి అర్హులైన ప్రతి పేదవాడికి అందించడమే ప్రజాపాలన ధ్యేయం అన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆరో వార్డు అభివృద్ధి బాధ్యత మరింత భుజస్కందాల మీద వేసుకుంటామని మోడల్ వార్డుగా తీర్చిదిద్దాం. మీరందరూ ఆ అవ కాశాన్ని కల్పించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించండి అని డాక్టర్ చంద్రకళ తెలిపారు. వైరాలో మారుమూల ప్రాంతం ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజల ముందుకు తీసు కొచ్చాము. లయన్స్‌క్లబ్ ద్వారా డాక్టర్ కాపా మురళీకృష్ణ ఎంతో ంది విద్యార్థులకు లాప్టాప్‌లు పంపిణీ ఆర్థిక చేయూత అందించి ఉన్నత స్థాయికి పంపారు. వృద్ధులకు మేమున్నామని నిత్యవసర వస్తువు లు పంపిణీ చేయడం జరిగింది. లయన్ ఐకేర్ హాస్పిటల్ ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్ణయించి వైద్య సేవలు అందించారు. భవిష్యత్తులో కూడా సేవా రంగంలో మా కుటుం బం ఎప్పుడు ప్రజలకు అండగానే ఉంటుందని అన్నారు. ఒక్కసారి వార్డు ప్రజలు ఆలోచించి వార్డు అభివృద్ధిపై ఎవరి పాలన బాగుంటుంది ఎవరు ఏమి చేయగలుగుతారు అని గ్రహించి ఒక్క ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపట్టే బాధ్యత నాది. వార్డు మౌళిక వసతుల కల్పనలో నిరంతర కృషి ఉంటుంది. అభివృద్ధికి ఆటంకం లేకుండా చేస్తానని హామీ ఇస్తున్నానని ఆరో వార్డు ప్రజలను కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ కాపా చంద్రకళ కోరారు.

# సిపిఐ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

-కంకి కొడవలి గుర్తుపై ఓటు వేయాలంటూ ఇంటింటి విజ్ఞప్తి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కొత్తగూడెం కార్పోరేషన్‌లోని 60 డివిజన్లలో, ఇల్లందులో రెండు, అశ్వారావుపేటలో ఒకటి, ఏదులాపురం మున్సిపాలిటీలోని 11 వార్డుల్లో , మధిర, వైరాలో ఒక్కో వార్డుల్లో సిపిఐ బరిలో నిలిచింది. సత్తుపల్లిలో రెండు వార్డుల్లో పోటీ చేస్తుంది. శనివారం సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా॥ కె. నారాయణ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు డివిజన్లలో ర్యాలీలు నిర్వహించారు. సిపిఐ నేతలకు ప్రజలు ఎదురొచ్చి స్వాగతం పలికి ప్రచారానికి ఆహ్వానించారు. కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్వంచలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కంకి కొడవలి గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సాంబశివరావు ప్రచారానికి విశేష ఆదరణ లభించింది. ఏ ప్రాంతానికి వెళ్లినా జనం ఆదరాభిమానాలతో సిపిఐ అభ్యర్థులను స్వాగతిస్తున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రచారంలో పాల్గొంటున్నారు. 11 వార్డుల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఆయా వార్డుల్లో ఉండి ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మధిరలోని ఏడవ వార్డు (మడుపల్లి)లో సిపిఐ అభ్యర్థి ఊట్ల కొండలరావు గెలుపును కాంక్షిస్తూ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి నేతృత్వంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. సిపిఐ నాయకులు , కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కొండలరావును గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ఇక్కడ కొండలరావుకు బిఆర్ఎస్, సిపిఎం మద్దతునిస్తున్నాయి. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సిపిఐ అభ్యర్థి నల్లమోతు శైలజ విజయాన్ని కాంక్షిస్తూ యర్రాబాబు నేతృత్వంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక్కడ శైలజను బిఆర్ఎస్, సిపిఎంలు బలపరుస్తున్నాయి. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, మండల కార్యదర్శి యమాల గోపాలరావు తదితరులు ప్రచార బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. శుక్ర, శనివారం భారీ ర్యాలీల నడుమ ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు తాతా మధుసూదన్, సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు ప్రదర్శనలో పాల్గొన్నారు. సత్తుపల్లిలో ఖాసీంబీ, యోబు విజయాన్ని కాంక్షిస్తూ శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, దండు ఆదినారాయణ, రామకృష్ణ తదితరులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సిపిఐ ప్రజల పక్షాన పోరాడిన విషయాలను గుర్తు చేస్తూ కంకి కొడవలి గుర్తుపై ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.



















## మున్సిపల్ ఎన్నికల్లో కుటుంబ సభ్యులు పోటాపోటీ







### భార్యాభర్తలు, తండ్రీకూతురు బరిలోకి..

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ఈసారి ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో కుటుంబ సభ్యులే వేర్వేరు వార్డుల్లో బరిలోకి దిగుతూ రాజకీయ వ్యూహాలకు కొత్త అర్థం చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో భార్యాభర్తలు, తండ్రీ కూతురు జంటల పోటీ పట్టణ రాజకీయాలను వేడెక్కిస్తోంది.

### కాంగ్రెస్‌లో భార్యాభర్తల రాజకీయ సమరం...

20వ వార్డులో కాంగ్రెస్ తరపున ఎండీ కమాల్‌పాషా పోటీ చేస్తుండగా, 22వ వార్డులో ఆయన సతీమణి ఎండీ రెహనాబేగం బరిలో ఉన్నారు. రెహనాబేగం గతంలో (2014 ఎన్నికల్లో) 9వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచి అప్పట్లో టీడీపీ చైర్పర్సన్ అభ్యర్థిని ఓడించడం ద్వారా రాజకీయంగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యం, పార్టీ వ్యూహాలే ఈదంపతుల ఉమ్మడి పోరుకు బలం ఇస్తున్నాయి.

### బీఆర్ఎస్‌లో కూసంపూడి దంపతుల డబుల్ ఛాలెంజ్...

గత పాలకవర్గంలో చైర్మన్‌గా పనిచేసిన కూసంపూడి మహేష్ ఈసారి 14వ వార్డులో మూడోసారి పోటీ చేస్తున్నారు. అదే సమయంలో ఆయన భార్య కూసంపూడి మాధురి 3వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. అధికార పార్టీ బలంతో పాటు వ్యక్తిగత రాజకీయ అనుభవం ఈ దంపతులను గట్టి పోటీదారులుగా నిలబెడుతోంది.

### బీజేపీలో మూడు కుటుంబాలు, ఆరుగురు అభ్యర్థులు...

బీజేపీ నుంచి కుటుంబ రాజకీయాలు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి ఆచంట సుబ్రహ్మణ్యం 14వ వార్డుఆయన కూతురు తులసీకృష్ణ 7వ వార్డు (సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి అడుగు) పెట్టారు. మరోవైపు జొన్నలగడ్డ నరేష్ 16వ వార్డు, ఆయన భార్య మమత 10వ వార్డు, మరొక కుటుంబం నుంచి జోనబోయిన కార్తీక్ 5వ వార్డు,ఆయన సతీమణి అరుణ 23వ వార్డు నుంచి బరిలో నిలిచారు. ఈ విధంగా ఒకే పార్టీ నుంచి మూడు కుటుంబాలు ఆరు స్థానాల్లో పోటీ చేయడం పట్టణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసింది. సత్తుపల్లి ఎన్నికలు ఈసారి వ్యక్తిగత ప్రతిభ కంటే కుటుంబ రాజకీయ వ్యూహాలకే ఎక్కువ ప్రాధాన్యం దక్కుతున్నాయన్న అభిప్రాయం బలపడుతోంది. మహిళా రిజర్వేషన్‌ను అవకాశంగా మలుచుకుంటూ కుటుంబ సభ్యులను రంగంలోకి దింపడం, అధికార, ప్రతిపక్ష పార్టీల్లోనూ ఒకే తరహా వ్యూహాలు,అభివృద్ధి అజెండాల కంటే వ్యక్తిగత నెట్‌వర్క్‌లే ప్రధాన ఆయుధంగా మారడం ఇవన్నీ కలిసివచ్చి, ఈ ఎన్నికలను సాధారణ మున్సిపల్ పోటీ నుంచి కుటుంబ శక్తుల రాజకీయ సమరంగా మార్చేశాయి.

## కాంగ్రెస్‌కే బిసి కులాల మద్దతు



**ప్రజాపక్షం/ మధిర :** మధిరను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బిసి కులాల ఐక్యవేదిక నేతలు ప్రకటించారు. శనివారం మధిరలో జరిగిన విలేకరుల సమావేశంలో బిసి కులాల నేతలు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సారధ్యంలో మధిరను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని వారు తెలిపారు. మధిర అభివృద్ధి కోసం ఫిబ్రవరి 11న జరిగే మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ టిడిపి పార్టీలకు బిసి కులాల ఐక్యవేదికగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో బిసిల ఐక్య సంఘం నేతలు సూరంశెట్టి నాగభూషణం, వాసంశెట్టి కోటేశ్వరరావు, వంగాల రామకోటి, తలుపులు వెంకటేశ్వర్లు, ఆలేరు సత్యనారాయణ, మల్లెల సత్యనారాయణ పాల్గొన్నారు.

## మద్దుకూరులో చోరీ కేసు నమోదు

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఇంట్లో ఎవరు లేని సమయంలో పట్టపగలే చోరి చేసిన సంఘటన శనివారం మండలంలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మద్దుకూరు గ్రామానికి చెందిన పోలోబోయిన కళ్యాణి ఈనెల 4వ తేదీన వ్యవసాయ కూలీ పనుల కోసం ఇంటి(డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయం)కి తాళం వేసి పనులకు వెళ్లింది. రాత్రి ఏడు గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడక ఇంటికి వేసిన తాళం పగుల గొట్టి, ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడివేసి ఉన్నాయి. వెంటనే ఇంట్లో వస్తువులను పరిశీలించగా నాలుగు గ్రాముల బంగారం ఉంగరం, పదిహేను తులాల వెండి, నగదు ముప్పై ఐదు వేలు చోరి జరిగినట్లుల బాధితురాలు గుర్తించింది. వీటి విలువ మొత్తంగా రూ 58,500లు ఉంటుందని బాధితురాలు వాపోయింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివరామక్రిష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ఎవరైన అనుమానితులు సంచరిస్తున్నట్లు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఏదులాపురంలో జోరుగా సిపిఐ అభ్యర్థుల ప్రచారం

**- భారీ ర్యాలీతో ఎరుపెక్కిన 28వ డివిజన్**
**- మారుమోగుతున్న కంకి-కొడవలిగుర్తుపై ఓటు నినాదం**






**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా సిపిఐ అభ్యర్థుల ప్రచారంలో జోరుగా సాగుతోంది. 28,29,30,31,32 డివిజన్లలో సిపిఐ అభ్యర్థుల విజయానికాంక్షిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి వారితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కంకికొడవలి గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నారు. అలాగే 20,21వార్డులో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా అభ్యర్థుల గెలుపుకై ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. 23,24లో ఇంఛార్జ్ సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా 23వ డివిజన్ అభ్యర్థికి ఎమ్మార్పీఎస్, ఎమ్‌పిఎస్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. 16డివిజన్‌లో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు దండి రంగారావు, రెంటాల శ్రీరాముల గెలుపుకై ప్రచారం చేస్తున్నారు. 19డివిజన్‌లో అక్కడి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం జోరుగాసాగుతోంది. ఇందులో భాగంగా 29వ డివిజన్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో 29వ డివిజన్ అభ్యర్థిని విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. అక్కడి పురవీధుల గుండా సాగిన ర్యాలీలలో జై సిపిఐ, కంకికొడవలి గుర్తుకే మన ఓటు అనే నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా ప్రజలలో తిరుగుతున్న అభ్యర్థులకు అపూర్వస్వాగతం లభిస్తుంది. వెన్నంటే ఉండి కష్ట, సుఖాల్లో అందించిన సేవలకే పట్టం కడతాం అంటూ పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మున్సిపాలిటీనాయకులు, డివిజన్ల కార్యదర్శులు, యువజన, మహిళా సమాఖ్య నాయకులు పాల్గొంటున్నారు.

# ఆశీర్వదించండి అండగా ఉంటా..

**- 22వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గూడా సంజీవరెడ్డి**
**- ప్రజల ఆశీస్సులతో ముమ్మరంగా సాగుతున్నప్రచారం**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఈ ప్రాంత ప్రజలతలలో నాలుకల పిలిస్తే పలుకుతూ అండగా ఉంటానని..మీ అమూల్యమైన ఓటును కారుగుర్తుపై వేసి గెలిపించాలని 22వ వార్డు అభ్యర్థి గూడా సంజీవరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మాజీ ఎంపీపీ బెల్లం ఉమాతో కలిసి సాయిగణేష్‌నగర్‌లో ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బెల్లం ఉమా బీఆర్ఎస్ హాయంలో చేసిన, అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అలాగే అభ్యర్థి సంజీవరెడ్డి మాట్లాడుతూ...ఈ ప్రాంతంతో తనబంధం విడతీయరానిదని, ఇక్కడి ప్రజల కష్ట సుకాల్లో ఎల్లవేళలా అండగా ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ ఏ సమస్య ఏర్పడిన ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే,వాటిని పరిష్కారం చేపించేవాడన్నారు.గత బిఆర్ఎస్ హయాంలోనే 90శాతం సిసిరోడ్లు ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. మున్సిపల్‌లో కౌన్సిలర్గా సేవ చేసే భాగ్యం ఉందని, నా అభ్యర్థిత్వాన్ని ప్రజల బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఇంఛార్జులు, మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా..ఆశీర్వదించండి

**బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి దొంతెబోయిన వెంకటేశ్వర్లు**




**ప్రజాపక్షం/వైరా:** దొంతెబోయిన వెంకటేశ్వర్లు అంటే ఆవార్డులో ఒక నమ్మకం. ఓ రైతు కుటుంబంలో జన్మించిన వ్యక్తి, ప్రతినిత్యం కష్టాన్ని నమ్ముకొని ప్రజల్లో ఒక్కడిగా ఉంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా మందలిస్తూ గ్రామంలో అందరిలో ఒకడిగా ఉండే దొంతెబోయిన వెంకటేశ్వర్లు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో సిపిఎం, సిపిఐ బలపరిచిన బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. దొంతెబోయిన వెంకటేశ్వర్లు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతి వాడలో ఆయనకు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. మహిళలు హారతి దిద్ది అన్నా మా ఓటు నీకే అంటూ అండగా నిలుస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసిమెలిసి మంచితనంగా ఉండే దొంతెబోయిన వెంకటేశ్వర్లు గెలుపులో ప్రతిఒక్కరూ కథం తొక్కుతున్నారు. ప్రచారపర్వం జోరుగా కొనసాగుతుంది. గ్రామంలో కారు జోరు మారుమ్రోగుతుంది. దొంతెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు నన్ను మీరు ఆదరించారు. అండగా ఉన్నారు. మీ ఇంటి బిడ్డలా మీలో ఒకడిలా ఉన్న నన్ను ఈ నెల11న జరిగే ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరిచిన కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను, ప్రతి సమస్యను అందరితో చర్చించి పరిష్కరిస్తా, వార్డులో అభివృద్ధి పనులు జరిగిన ఒక్కడి నిర్ణయం ఉండదు, వంద మంది నిర్ణయాలు తీసుకున్న తర్వాతే అభివృద్ధికి మారుపేరుగా వార్డును నిలుపుతా, వార్డులో ఉన్న మౌళిక వసతుల కల్పనకు కమ్యూనిటీ హాల్‌లో నిర్మాణానికి కృషి చేస్తాను, అభివృద్ధి చేయడానికి నేను మీ ముందుకు వస్తున్నాను, మీరు దీవించండి, ఓటు వేయండి, అభివృద్ధి చేయకపోతే నిలదీసి అడగండి అని ఆయన ప్రజలను కోరారు.

# ఫణితి సైదులు గెలుపు వార్డు అభివృద్ధికి నాంది..

**వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**ప్రజాపక్షం/వైరా:** ఫణితి సైదులు గెలుపుతో అభివృద్ధికి మారుపేరుగా ఏడో వార్డు ఉంటుందని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. శనివారం ఏడో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి కాంగ్రేస్ ఫణితి సైదులు విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున వార్డు ప్రజలు తరలించారు. వార్డులో పర్యటన చూస్తే ఒక్కసారిగా జన ప్రభంజనంగా నిండిపోతుంది. సైదులును గెలిపించండి, అభివృద్ధికి సైదులు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాడు అని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. యువకుడు ఉత్సాహవంతుడు నిత్యం ప్రజలతో కలిసి ఉండే నాయకుడు ఫణితి సైదులు, సైదులు గెలిస్తే వార్డులో ప్రతి పని కూడా తన ఇంటి పనిలా చేసి తన ఇల్లులా వార్డును చూస్తాడని వారు తెలిపారు. అనంతరం ఫినతి సైదులు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి వార్డులో రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ నన్ను నా ఎదుగుదలకు తోడ్పాటు అందించారని, నా రాజకీయ గురువు అయిన బొర్రా కుటుంబం రుణం ఎప్పుడు తీర్చుకోలేనిని తెలిపారు. వార్డులో నిత్యం ప్రజలకు అండగా ఉంటాను, మీలో ఒకడిగా మీ సమస్యల పట్ల పోరాడతాను, పరిష్కరిస్తాను, రానున్న రోజుల్లో వార్డులో కావాల్సిన అన్ని రకాల మౌళిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సహకారంతో కృషి చేస్తానని సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి చలపతి, పోటు మధు, సరిపూడి కోటేశ్వరరావు, ముళ్ళపాటి సీతారాములు, నూతి సత్యనారాయణ, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, ఫణితి ఉష; వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమోతు రామయ్య మరణం సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** సిపిఐ సీనియర్ నాయకులు నల్లమోతు రామయ్య మరణం సిపిఐ కి తీరని లోటని సిపిఐ జాతీయసమితి సభ్యులు బాగం హేమంతురావు అన్నారు. శనివారం కొణిజర్లలో రామయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కొణిజర్ల మండలంలో సిపిఐ బలోపేతానికి ప్రజాసమస్యల పరిష్కారానికి రామయ్య నిరంతరం కృషిచేశాడని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కార్యకర్తలు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, వైరా నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఏ చంద్రావతి, దొండపాటి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో సిపిఐ అభ్యర్థినిని గెలిపించండి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్, సిపిఎం, టిడిపి బలపరుస్తున్న సిపిఐ 15వ వార్డు దుద్దెపూడి అభ్యర్థిని నల్లమోతు శైలజ కంకి కొడవలి గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరుతు శనివారం దుద్దెపూడి కాలనీలో ఇంటింటి ప్రచారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యరా బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల నాగభూషణం, కొత్త వెంకటేశ్వర్లు, అమర్లపూడి మరియమ్మ, ఏరువ నరసింహారావు, సిపిఐ నాయకులు అమర్లపూడి అనిల్, కొత్త మధు, నల్లమోతు సురేష్, చెరుకుమల్లి భాస్కర్‌రావు, పుల్లారావు, సిపిఎం నాయకులు కొత్త సీతారామయ్య, కొత్త నాగేశ్వరరావు, చెరుకుమల్లి రాంబాబు, పోట్ల వెంకటేశ్వర్లు, నాగటి భిక్షం, చెరుకుమల్లి రమాదేవి, మెరుగుమని తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఎన్నికలు.. పల్లె నాయకులు

**ప్రజాపక్షం/కల్లూరు:** గత రెండు నెలల క్రితం పంచాయతీ ఎన్నికల్లో పట్టణ నాయకులు పల్లె ప్రాంతానికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రస్తుతం పుర ఎన్నికలు జరుగుతుండడంతో గ్రామీణ ప్రాంత నాయకులు పట్టణ ఎన్నికలకు తరలి వార్డుకో పదిమంది నాయకులు ఇంటింటి ప్రచారంలో పట్టణ నాయకులకు సహకరిస్తూ ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా గెలుపు కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నట్టు పోటాపోటీగా పల్లె నుంచి పట్నానికి తరలి వెళ్లి ప్రచారంలో పాల్గొంటున్నారు. హోరా హోరీగా ఉన్న వార్డుల్లో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేకంగా రాజకీయ జమ్మిక్కులు కలిగిన వ్యక్తులను అనుభవమైన నాయకులను ఆయా వార్డులకు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తూ ఓటర్ల జాబితాతో జల్లెడబడుతూ ఇన్చార్జులుగా వ్యవహరిస్తూ బాధ్యతలను అప్పగించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారంలో పాల్గొన్న నాయకులతో రాత్రి కాల సమయంలో వార్డు ఇన్చార్జిలతో ఆయా పార్టీల అధ్యక్ష కార్యదర్శులు సమీక్ష నిర్వహించుకుంటున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారిని రప్పించుకునేందుకు ప్రత్యేక ప్రణాళికను చేపట్టారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు ఆయా పార్టీలు నాయకులు, కార్యకర్తలతో రాత్రి కాల సమయంలో రెండు మూడు గంటల పాటు స్పష్టంగా కాన్ఫరెన్స్ చేస్తున్నట్లు నాయకుల్లో చర్చలు నడుస్తున్నవి.

# జోరుగా బిఆర్ఎస్ అభ్యర్థి మోహన్ ప్రచారం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో భాగం గా 5వ డివిజన్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మో హన్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మాజీ ఎంపిపి బెల్లం ఉమా విజయాన్ని కాంక్షి స్తూ ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. పదేండ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అందించినట్లు తెలిపారు. ఈ ప్రాంత సైతం బిఆర్ఎస్ హయంలోనే అభివృద్ధి చెందిందన్నారు. ఇంకా మిగిలిన సిసిరోడ్లు, డ్రైనేజీలు, మౌలికవసతులను కల్పిస్తానని అభ్యర్థి మోహన్ హామీ ఇచ్చారు. ఈ ప్రచారం సాంతం ప్రజల ఆదర, అభిమానాలు, ఆశీర్వదాలతో ముమ్మరంగా సాగుతోంది. మంలో డివిజన్ల ఇంఛార్జులు, బిఆర్ఎస్ మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించండి అండగా ఉండండి

**కాంగ్రేస్ కౌన్సిలర్ అభ్యర్థి మిట్టపల్లి కృష్ణవేణి**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ 12 వ వార్డులో కాంగ్రేస్ కౌన్సిలర్ అభ్యర్థి మిట్టపల్లి నాగి సతీమణి మిట్టపల్లి కృష్ణవేణి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో కృష్ణవేణి కాంగ్రేస్ నాయ కులతో కలిసి ప్రచారంలో ముందుకు పోతూ ఇందిరమ్మ పాలనలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కాంగ్రేస్ తోనే అభివృద్ధి సాధ్యమంటూ ప్రచారంలో ముందుకు పోతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం సమస్యలను పరిష్కరిస్తాను, వార్డులో ఎక్కువ నిధులు తీసు కొచ్చి అభివృద్ధికి కేంద్ర బిందువుగా ఉంచుతానని ఆమె అంటున్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో నిధులు తీసుకొస్తానని ప్రతిచోట అభివృద్ధిని చూపిస్తానని ఆమె తెలుపుతున్నారు.

# సిపిఐ, తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## - ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు





**ప్రజాపక్షం/పాల్వంచ :** కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుకొనే వాడిని కాను నేను మీ వాడిని. నీకు అందుబాటులో ఉండేవాడిని నేను, ఆశీర్వదించండి. పాల్వంచ అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కంకీ కడవలి గుర్తుపై ఓట్లేసి తెలుగుదేశం సిపిఐలు బలపరిచిన ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి మరింత ఆత్మ స్థైర్యాన్ని కలిగించాలని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు కోరారు. కొత్తగూడెం మున్సిపాలిటి కార్పోరేషన్ పాల్వంచ డివిజన్‌లో సిపిఐ, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థులైన అడుసుమిల్లి సాయిబాబ, మడకం కమల, వల్లపు లలిత కుమారి, పగిడపల్లి ఆది లక్ష్మి, గుగులోత్ కల్పన, భట్టు విజయ, ఏ. ప్రసాద్, నామా కీర్తి, జి. వెంకటేష్, బి. శారద, రావుల స్వాతి, ఉప్పుశెట్టి రాహుల్‌ల గెలుపును కాంక్షిస్తూ శనివారం పాల్వంచలోని 40, 37, 01, 02, 03, 04, 05, 06, 07, 43, 35, 34 తదితర డివిజన్‌ల పరిధి రాం నగర్, మార్కెట్ ఏరియా, శాస్త్రీరోడ్, ఎంజి రోడ్, బ్రాహ్మణ బజార్, రాజీవ్‌గాంధీ మార్కెట్ ఏరియా, సీతారామపట్నం, మారుతీ నగర్, ప్రియదర్శిని కాలనీ, బొల్లోరుగూడెం, కేఎస్‌పి రోడ్, కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్, ప్రశాంత్‌నగర్, యాష్ కాలనీ, ఇంటర్ మీడియెట్ కాలనీ, ఏ కాలనీ, హమాలి కాలని, జయమ్మ కాలని, కాంట్రాక్టర్స్ కాలనీ, ఇందిరా కాలనీ, వెంగళరావు కాలని, నెహ్రూనగర్, దమ్మపేట సెంటర్‌లలో శనివారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు కాలనీలలో కార్యకర్తలు, అభిమానులు ఎర్రజెండాలు, పసుపు జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దీనితో పట్టణం ఎరుపు, పసుపు వర్ణాలతో కళకళలాడింది. అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమైన ర్యాలీ, పోలీస్ పెట్రోల్ బంక్, నటరాజ్ సెంటర్, శాస్త్రీరోడ్ మీదుగా బొల్లోరుగూడెం నుండి ప్రశాంత్‌నగర్ కాలనీ వరకు సాగింది. అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టారు. పూల వర్షం కురిపించారు. కురిపించిన పూలవర్షంలో తడిసి ముద్దయిపోయారు. ప్రజానాట్యమండలి కళాకారుల ఆటలు హుషారు తెచ్చాయి. యువకులు డ్యాన్సులతో అలరించారు. రోడ్ షో ఆధ్యంతం విజయోత్సవ ర్యాలీని తలపించినది. అనంతరం ఎంఎల్ఏ కూనంనేని మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎన్నికల మోహం ఎరుగని పాల్వంచకు ఎన్నికలు జరగనుండటంతో వాడ వాడలా పండగ వాతావరణం నెలకొందని, మైకుల హోరు, డప్పు చప్పుల్లు, ర్యాలీలతో జన జాతరలాగా ఉందన్నారు. పాల్వంచ పట్టణానికి ఎన్నికలు లేకపోవటంతో అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఎన్నికలు నిర్వహించి పాలన గాడిలో పెట్టాలని ప్రభుత్వంతో పోరాడి కొత్తగూడెం, సుజాతనగర్‌లోని కొన్ని పంచాయితీలు, పాల్వంచ పట్టణాన్ని కలిపి కొత్తగూడెం కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు మాత్రమే సహరించారని తెలిపారు. పాల్వంచ సమగ్రాభివృద్ధి కోసం ఎన్నికలు తీసుకొచ్చామన్నారు. ఇప్పటికీ కొందరు ఎన్నికలు నిలిపివేటానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. వారు కుట్రలను చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. కాబట్టి తేడా వస్తే ప్రశ్నించే అధికారం మీకుందన్నారు. మీకు జవాబదారి తనంగా ఉంటామన్నారు. నీతి, నిజాయితీ, అవినీతికి ఆస్కారం లేని పాలన అందిస్తామన్నారు. మీ అందరి సహకారంతో పాల్వంచ పట్టణాన్ని అభివృద్ధికి చిరునామాగా నిలిపి చూపిస్తామని హామీ ఇచ్చారు.

### - సమస్యలు పరిష్కరిస్తాం : కూనంనేని

డివిజన్‌లలో నెలకొన్న పలు సమస్యలు ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు సహకారంతో పరిష్కరిస్తామని పోటీ చేస్తున్న టిడిపి, సిపిఐ అభ్యర్థులు అన్నారు. పైపులైన్ లీకెజీలను అరికట్టి ఎలాంటి అవాంతరాలు లేకుండా మంచినీటి సరఫరా, వీధిలైట్ల ఏర్పాటు, దోమలు వ్యాప్తి చెందకుండా నిత్యం పారిశుధ్య పనులు చేపడతామన్నారు. విద్యా, వైద్యం పేదలకు అందించటానికి పాటుపడతామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తామని చెప్పారు. ఇందులో ఎలాంటి బంధుప్రీతికి ఆస్కారం లేకుండా చూస్తామన్నారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు సిపిఐ జిల్లా నేత సాబీర్ పాషా

## - ఇంటింటి ప్రచారంలో ముందంజ





**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ నేత ఎస్‌కే సాబీర పాషా 29వ డివిజన్ అభ్యర్థి మాచర్ల శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగగా, ఆయనకు పలు చోట్ల ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ 29వ డివిజన్‌తో కార్పోరేషన్ వ్యాప్తంగా సిపిఐకి మంచి ఆదరణ లభిస్తోందని, అనుకూల పవనాలు వీస్తున్నాయని, దీంతో ప్రత్యర్థుల్లో గుబులు మొదలైందన్నారు. నిత్యం ప్రజలతో ఉండే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా తమతమ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటాయన్నారు. ఎన్నికలు కలుషిత వాతావరణంలో సాగుతున్నాయని, ఓటర్లు మంచిచెడులు ఆలోచించాలని తెలిపారు. ఈ ఎన్నికలు మంచి చెడుల మధ్య సాగుతున్నాయని చెప్పారు. కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగురడం ద్వారా అవినీతి రహిత పాలన అందుతుందని చెప్పారు. ఈ ప్రచారంలో మున్నా లక్ష్మి కుమారి, నేరెళ్ల రమేష్, బత్తుల నాగరాజు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు నిమ్మతోట శ్రావణి, 7వ వార్డు ఫణితి సైదులు, 9 కట్ల సంతోష్,17 బత్తుల సుమతి, 18 గోరింట్ల శ్రీదేవి, 19వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి చింత నిప్పు సులోచన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శికట్ల రంగారావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం మంత్రులు ప్రజలను పట్టించుకోలేదని, అందుకే గడిల పాలనను బద్దలు కొట్టి ప్రజాపాలన తెచ్చుకున్నారని, ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కోరిక మేరకు సామాన్య పేద మధ్యతరగతి వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రేస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ సూతకాని జైపాల్, యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, కాంగ్రేస్ పార్టీనాయకులు ఖమ్మం మీరా, షేక్ బీబా, వేముల రత్నాకర్, కట్ల నాగరాజు, చెరుకూరి కిరణ్, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బేబీమూన్‌లో సేంద్రియ వ్యవసాయ ప్రదర్శన




**ప్రజాపక్షం/ ఖమ్మం :** యాంత్రీక జీవితంలో మరుగున పడిపోతున్న ఆరోగ్య జీవన విధానాలను, వ్యవసాయ పద్ధతులను నేటి తరానికి పరిచయం చేసే ఉద్దేశంతో ఖమ్మం బేబీమూన్ హైస్కూల్‌లో సాంప్రదాయ సేంద్రియ వ్యవసాయ ప్రదర్శనను శనివారం ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. బేబీమూన్ కరస్పాండెంట్ కేసా వీరన్న, కేసా సుగుణ దీనిని ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా మూడు నుంచి ఐదు తరగతుల విద్యార్థులు మోడల్ గ్రామాన్ని నిర్మించి అబ్బురపరిచారు. భూమిని వ్యవసాయానికి సిద్ధం చేయడం, నీటిపారుదల తదితర పద్ధతులను వివరించారు. ధాన్యం నుండి బియ్యం, గోధుమల నుండి పిండి తదితర వాటిని ప్రదర్శనలో కండ్లకు కట్టినట్లు చూపారు. గత జీవన విధానాలైన రోలు, రోకలి, ధాన్యం దంచడం, విసురురాయి వాడకం, ఎడ్లబండి తదితర నమూనాలను ప్రదర్శించారు. మరుగునపడుతున్న గ్రామీణ ఆటలను కూడా ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి ఖమ్మం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వరూప, రమాదేవి, రజిత, సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

# నిలిచిన నీటి సరఫరా..!

## పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ వైరా :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో వారం రోజులుగా త్రాగు నీటి సరఫరా నిలిచిపోయింది. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 16వ వార్డులో ఏర్పాటు చేసిన మోటార్ చెడి పోయింది. ఈ విషయమై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించ లేదు. మున్సిపల్ కమిషనర్‌కు నేరుగా ఫిర్యాదు చేసినా త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు స్థానికులు ఆందోళనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో శనివారం ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడంతో అరకొర ప్రచారం జరుగుతుందని వెంటనే మోటార్‌ను మరమ్మతు చేయించి త్రాగునీరు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులకు విప్పలమడక సర్పంచ్



**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులకు వైరా మండలం విప్పలమడక సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి ఎంపికయ్యారు. ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ భవన్‌లో రాష్ట్రస్థాయి మహిళా గ్రామ సర్పంచ్‌ల శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విప్పలమడక గ్రామ సర్పంచ్‌ను ఎంపిక చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై శిక్షణ ఇవ్వనున్నారు. హేమిమా చక్రపాణితో పాటు రఘునాథపాలెం మండలం జికెబంజర సర్పంచ్ జ్యోతి, చింతగుర్తి ప్రియాంక, కొణిజర్ల మండలం మోకాలకుంట గ్రామ సర్పంచ్ అనిత శిక్షణా తరగతులకు ఎంపికయ్యారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుకు వారంటీ లేదు..

## -కూటమి అభ్యర్థులను గెలపించండి : తాతా మధుసూదన్‌రావు



**ప్రజాపక్షం/వైరా:** కాంగ్రేస్ ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారంటీలకు వారంటీ లేదని ఎమ్మెల్సీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్‌రావు అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9 కౌన్సిరల్ అభ్యర్థి గుడిమెట్ల రజిత, 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని రజిని, 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి వార్డుల్లో సిపిఐ, సిపిఎం, బిఆర్‌శ్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్‌షోలో తాతా మధుసూదన్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీ అభివృద్ధిని కాంగ్రేస్ ప్రభుత్వంపూర్తిగా విస్మరించిందని, త్వరలో జరగనున్న మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి ప్రతి ఓటరు బుద్ధి చెప్పాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేసింది కెసిఆర్ అని, అభివృద్ధి పని జరిగి ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. వైరా మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ ఇండోర్ స్టేడియం వైరా రిజర్వాయర్ ట్యాంక్ బండ్ శాకాహార మాంసాహార సమీకృత కేంద్రాలు గిరిజన భవనం వంటి నిర్మాణాలు చేపట్టింది. బిఆర్ఎస్ ప్రభుత్వం వినని బిఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి జరిగేటట్టేనని అన్నారు. అనంతరం చైర్‌పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్నామని, వైరా మున్సిపాలిటీలో నన్ను గెలిపిస్తే వైరా ప్రజలందరికి సేవాకురాలిగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోతు చంద్రావతి, సిపిఎ ంరాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు, లకావత్ గిరిబాబు, బానోతు మంజుల మదన్‌లాల్, బిఆర్ఎస్ నాయకులు తండ్రా అమీన్, విలాసాగరం నరేస్, కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, సుంకర సుధాకర్, పాషా, గుడిమెట్ల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.